# ప్లాటిపస్

కె. యస్. రమణి

పిట్టగోడ కానుకుని టీ కోసం యెదురుచూస్తూ వున్నాను. జీవితంలో చాలా భాగం నిరీక్షణలోనే గడిచిపోతుంది. గుర్తించం కానీ, ఆ స్పృహ వుండదు కాని చాలా వాటి కోసం చాలా రకాలుగా నిరీక్షించటంలోనే యెంతో జీవిత కాలం వ్యర్థమైపోతోంది.

'ఈ నాథ్ యింకా తగలడ్డేమిటి' అనుకుంటూ పైకి చూశాను. పశ్చిమంలో ఆకాశం తగలబడిపోతోంది. యెరుపూ, పసుపూ కలిసిన సాయంత్రం యెండ పిట్టగోడపక్కన కొబ్బరి ఆకులమీదపడి అందంగా మెరుస్తోంది.

"స్సార్".. చెవిలో పిల్చినట్టయి వెనక్కి తిరిగితే- మెట్ల మీద స్వామినాథన్ టీ కప్పుతో. కప్పు అందించి మళ్ళీ మెట్లవద్ద కెళ్ళి నుంచున్నాడు. టీ సిప్ చేసి "నాథ్ యెలావుంది జీవితం" అన్నాను. నాథ్ యెప్పట్లానే నవ్వాడు. ఈ బాల కార్మికుడికి తెలుగు సరిగ్గా రాదు. తెల్లటి రంగు. దృఢంగా రూపుదిద్దుకుంటున్న లేత అవయవాలు. మాసిన బనియన్ చిరుగుల్లోంచి.... యేదో మలయాళపు సినిమాలో రేప్ చెయ్యబడ్డ కుర్రాడి పోలికలు కన్పిస్తాయి ... అన్నట్టు నారాయణ యివ్వాళ తగలడుతాడేమో. యీ రోజు పేపర్ వర్క్ పూర్తి



# సమాచారము

## "నర్తనశాల" రూపకం

డాక్టర్ వక్కలంక లక్ష్మీపతిరావు రచించిన "నర్తనశాల" రూపకాన్ని విశాఖ నగర మేయర్ శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి ఇటీవల ఆవిష్కరించారు.

విశాఖ సారస్వత వేదిక ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాశ్రమంలో జరిగిన సాహితీ కార్యక్రమానికి ఆచార్య దివాకర్ల రామమూర్తి అధ్యక్షత వహించారు. కవిగారు తన 'నర్తనశాల'ను గణపతిరాజు అచ్యుతరామరాజు గారికి అంకితం చేశారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎస్.వి.జోగారావు ప్రసంగిస్తూ, తిక్కన ఫక్కీని అనుసరిస్తూనే రచయిత తన సొంత గొంతును సమకూర్చి 'నర్తనశాల'కు నిండుదనాన్ని సమకూర్చారని చెప్పారు. శ్రీయుతులు కొండముది శ్రీరామచంద్రమూర్తి కవి కవితా శిల్పాన్ని వివరించారు. శ్రీ వెలిచేటి సుబ్రహ్మణ్యం, శ్రీ రంగాభట్ల గున్నేశ్వరశర్మ, శ్రీ టి.సత్యనారాయణ, శ్రీ సి. సీతారామమూర్తి మొదలైన వక్తలు 'నర్తనశాల' రచనా విశిష్టతను ప్రశంసించారు. శ్రీ సాటేలు తిమ్మారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.




## ప్రగతి వార్షికోత్సవం

రాయగడ (ఒరిస్సా) లోని ప్రగతిసాహితీ సంస్కృతీ సంస్థ ఇటీవల తన ఏడవ వార్షికోత్సవ వేడుకలను స్థానిక శ్రీ రాధాకృష్ణ కళామందిర్‌లో జరుపుకుంది. స్థానిక టౌన్‌హాల్లో ప్రత్యేక సమావేశం జరిగింది. సంస్థ కార్యదర్శి శ్రీ వంగపండు అశోక్ కుమార్ సమావేశం నిర్వహించారు.

బహిరంగ సభలో పండిట్ రఘునాథ పాణిగ్రాహి (సినీ గాయకులు)గారిని సంస్థ సన్మానించింది. ముఖ్య అతిథిగా శ్రీ ఎన్.ఆర్. నంది, ముఖ్య వక్తగా శ్రీ కె. శివారెడ్డి, అతిథిగా డాక్టర్ చందు సుబ్బారావు పాల్గొన్నారు. శ్రీ వై. వి. మోహనరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ నందిని జోత్స్న పరిచయంచేయగా శ్రీ శివారెడ్డిని శ్రీ వంగపండు అశోక్ కుమార్ పరిచయం చేశారు. డాక్టర్ చందును శ్రీ వెంపలి శివప్రసాదు పరిచయం చేశారు.

స్థానిక సబ్ కలెక్టర్ శ్రీ మహంతి సన్మాన పత్రాన్ని అందజేశారు. ప్రవాసాంధ్రలో వున్న ఇతరేతర సోదర సాహితీ సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

సభ అనంతరం "మంచంమీద మనిషి" నాటిక ప్రదర్శన జరిగింది.

చేద్దామనుకున్నాను. సెలవు రోజులైనా యీ రెండ్రోజుల్లో ఆ పనీ అయిపోవాలి. నారాయణ వొస్తానని మరీ కబురు చేసి వెళ్ళాడు. నారాయణ వొస్తాడు అంటేనే కొంత అనీజీగా వుంది. నారాయణ వొచ్చి దాదాపు అయిదారు నెల్లయ్యాయి — మళ్ళీ యిదే.. సమయం గడపటం భారంగావుంది.

టీ అయిపోయింది. ఆలోచనల్నుంచి బయటపడ్డాను. మళ్ళీ కవ్వింపుగా "యెలా వుందీ జీవితం" అన్నాను నాథ్ మొహంపై పడిమెరుస్తున్న యెండను చూస్తూ. మళ్ళీ నవ్వాడు. నాథ్. నవ్వుతుంటే కళ్ళార్పకుండా చూశాను. పిడినవ్వులో అందమూ వుంది. విల్లనీ వుంది- హామర్ గాడి నవ్వులా. వొయసు వొదలని అమాయికతా, బతుకు చేదుపై కసీ కలగలిసిన ఆ నవ్వు కోసమే. రోజూ పలకరిస్తాను అబ్సర్డ్‌గా. వాడది చాలా సహజంగా తీసుకుని నవ్వుతాడు. గ్లాస్ తీసుకుని రెండేసిమెట్లు వొక్కసారిగా గెంతుతూ దూకుడుగా వెళ్ళిపోయాడు స్వామినాధన్.

సిగరెట్ వెలిగించి....యింకో 'పదినిముషాలు చూసి వెళ్ళిపోవాలి తప్పదు! రానీ రాకపోనీ. రాకపోతేనే బావుంటుంది' అనుకుంటూ వీధిలోకి చూసి వులిక్కిపడ్డాను. వచ్చేస్తున్నాడు నారాయణ-పిట్టగోడ దగ్గిరికి వెళ్ళి తొంగి చూశాను. కాదు- ఆ వ్యక్తి నారాయణ కాదు. పొరపడ్డాను-సాధారణంగా వ్యక్తుల్ని వొక్కసారి చూస్తే అంత సులభంగా మర్చిపోనువేను. వొక్కసారి కలుసుకున్న ఘట్టాలు గుర్తొచ్చి పోలికలు గుర్తురాక యివి రెండూ గుర్తొచ్చి పేర్లు గుర్తులేక పొరపాట్లు జరుగుతూనే వుండే అవకాశాలు లేకపోలేదు. కాని నారాయణ విషయంలో మాత్రం పొరబడ్డానికి అవకాశం వుంది ఖచ్చితంగా. యెందుకంటే నారాయణ

### అన్నమే కావాలి...!

*గన్ కి పూవుకి
సరసమైతే
జీవోద్భవం
విరసమైతే
విచ్ఛిన్న పిండం
అందుకే సరసం కావాలి....!

* (రే)గన్. (ఆంద్రి) పోవ్ (పూవు)

—రంధి సోమరాజు

వొక్కోసారి వొక్కోవిధంగా దుస్తులు మారుస్తూ వుంటాడు. శుభ్రంగా ప్యాంటూ షర్టూ వేసుకుని వొరోజు. పైజమాతో వొరోజు. అచ్చు తెలుగువాడి పంచెకట్టుతో వొరోజు- బియ్యే చదువుకునే రోజుల్లోనూ అంతే.... బియ్యేలో ఫేలయినా జీవితంలో ఫస్టుగా ప్యాసయి, చాలా మంది దృష్టిలో రేంక్ కూడా తెచ్చుకున్న ప్రయోజకుడయ్యాడు. అప్పటి వొక బెంచీలో కూచున్న పరిచయాన్ని పొడిగిస్తూ వస్తున్నదీ వాడే. యిప్పటికీ యిలా అప్పుడప్పుడూ చెప్పి మరీ వొచ్చి, కొంతసేపు గడిపి కొంతగందరగోళాన్ని, అసహ్యాన్ని అసహనాన్ని రేకెత్తించి వెళుతుంటాడు.

పది నిముషాలయ్యింది....యిక లాభంలేదు. వెళ్ళి డ్రెస్ చేసుకుని రూమ్‌కి తాళం వేసి కిందికి దిగివొచ్చి స్కూటర్ బయటకు తీశాను.

యూనివర్సిటీ కాంపౌండ్‌లోకి మలుపు తిరిగి స్పీడ్ బ్రేకర్ వద్ద పెద్ద గెంతు గెంతడంలో తమాయించి, స్కూటర్ వేగం తగ్గించి, బ్లాక్ ముందు స్కూటరాపి లాక్ చేశాను. ఈ బ్లాక్....యూనివర్సిటీ... మనుషులూ, అంతా రొటీన్-రాటెన్ రొటీన్ కాకుంటే ఎంత బావున్నా... గదిలో ప్రొఫెసర్ గారికి విష్ చేసి కూచున్నాను.

నారాయణ కబురుతోనే కాకుండా యెందుకో బాగా డిస్టర్బ్ అయ్యింది. మొహమంతా గజిబిజిగా వుంది.

పార్మాలిటీస్ లేకుండా పినాప్పుస్ పైన చర్చ ప్రారంభించారు. ఆ మాటల్లో, వాదనల్లో యేదో నిరాసక్తత. నిర్లిప్తత: ఆ నుదుటిమీద ముడుతల్లో యెంతో అనుభవం వుంది. ఈ పదేళ్ళలోనూ నేను నేర్చుకున్న యెంతో సాహంకం వుంది. కాని యెట్లా యీ వాతావరణంలో యిక్కడ యింత సజీవంగా వున్నారో తెలుసుకోవాలని ప్రయత్నిస్తూనే వున్నాను. చర్చలోకి మనసు కేంద్రీకరించాను. వో పది నిమిషాల తర్వాత "యిక మిగిలింది రేపు చూద్దాం" అన్నారాయన అకస్మాత్తుగా ఆపి. మౌనంగా కళ్ళతోనే సెలవు పుచ్చుకొని లేచి పోతోతుంటే "హౌ ఆర్యూ" అన్న ఆర్ద్రస్వరం వినిపించి తిరిగి "నాట్ వర్స్" అన్నాను నవ్వే ప్రయత్నంచేస్తూ. ఆయన మొహంలో యేదో బాధ నీడ కనిపించింది. దానికి కారణం ఆయన ఆలోచనకూ, ఆచరణకూ మధ్య విశాలమౌతున్న అగాధమే కావొచ్చు. యీ జీవితం విధించిన మేధో బానిసత్వపు చేదుతనం నుంచి తప్పించుకోలేని నిస్సహాయతా కావొచ్చు. అంతకంతకూ యెక్కువవుతున్న నిష్క్రియతా శూన్యమే కావొచ్చు. చ్చ....




నేను మాత్రం ఏం చేస్తున్నాను - యిప్పుడు ఆలోచిస్తూ "వున్నాను". యిక్కడ జీవితం గురించి ఆలోచించడమే యెక్కువ జరుగుతుంది. జీవించడం జరగదు. "వేర్ యీజ్ ది లైఫ్ వియ్ హేవ్ లాస్ట్ యిన్ లివింగ్" - నిర్లిప్తంగా నవ్వుకుని గబగబా స్కూటర్ వొద్దకి నడిచి స్టార్ట్ చేశాను. ఆకాశం నిర్మలంగా వుంది తల్లి ప్రేమలా. మబ్బులు లేని నీలి ఆకాశంలో సుదూరంగా చుక్కల దీపాలు వొక్కొక్కటిగా వెలిగించబడుతున్నాయి.

వెనకసీటు పట్టుకుని ఆపినట్లయి కుదుపుకి నిలిచి చూస్తే వర్మ. చిన్ని కళ్ళలో కొంటెతనం. వుత్సాహం. పాతికేళ్ళ యౌవ్వనం తాలూకు తీపి. నారాయణ పూరే అతిస్ట్. నారాయణ రెకమెండేషన్ తోనే సీటు సంపాయించుకున్నాడు. నారాయణ నాకు తెలిపినంత మాత్రాన. నా వద్ద కూడా అతి చనువు ప్రదర్శించాలని అతను ప్రయత్నించటం నాకు నచ్చదు. యిటీవల నారాయణ తెచ్చిన తల నెప్పులలో ముఖ్యమైంది యిదొకటి.

"యిక్కడ దేన్ని గురించో యిప్పుడు తల బద్దలు కొట్టేసుకుంటున్నారని రూఢిగా చెప్పగలను యిప్పటికి. కాలనీ క్రాస్ దాకా లిఫ్టిస్తే దేని గురించో కూడా చెప్పెయ్యగలను" అన్నాడు నవ్వుతూ.

అసహనంగా అనిపించింది.

"గుడ్ బోయ్ లాగా కూచో వెనక" అని స్కూటర్ని ముందుకి నడిపించాను. క్రాస్ వొద్ద ఆపి వర్మ థ్యాంక్స్ కి చిరునవ్వి మళ్ళీ రూమ్ వేపుకి.

రూమ్ తాళం తెరుస్తూ అటుప్రక్క చూశాను. పిట్టగోడ కానుకుని చేరగిలబడి వున్న ఆకారం నారాయణదే....నాకేం తోచలేదు. బయటిలైటు వేసి నారాయణ వంక చూశాను. కళ్ళు తెరిచి నవ్వాడు పలకరింపుగా. తల వంకించి లోపలికెళ్ళి బట్టలు మార్చుకుని వొచ్చి కుర్చీలు తెచ్చి వేశాను. మధ్య టీపాయ్ అమర్చి "కాఫీ. టీ?" అన్నాను.

మీకు పిల్లల చదువు గురించి దిగులుగా వుందా?

మీ పిల్లల్ని మెడిసిన్ / ఇంజనీరింగ్ వంటి కోర్సులకు పంపించాలనేది మీ ఆకాంక్ష! కాని మీ పిల్లలు 7వ / 10వ తరగతి కూడా పాస్ కాలేరేమోనని, పాసయినా పై చదువులకు పనికిరారని నిస్పృహ చెందుతున్నారు!

మీ పిల్లలు చదువులో ఎంతో వెనుకబడిపోయారని, అసలు పునాది (స్టాండర్డ్స్) ఏమీలేదని: మధ్యలో చదువు మానేశారని నిరాశ చెందుతున్నారా?

మీ పిల్లలు ఏదో పరీక్షలు పాస్ కావటంకాక, మంచి విద్యా ప్రమాణాలతో పై చదువులకు పనికొచ్చేటట్లుగా రూపొందాలని ఆకాంక్షిస్తున్నారా?

అందుకు సమాధానం - మా ప్రత్యేక శిక్షణా విభాగం IOSE (తెలుగు & ఇంగ్లీషు మీడియం) : హాస్టల్ వసతితో!
వివరాల కోసం 55 పైసలు రిప్లయ్ కవర్ తో వ్రాయండి.

రెగ్యులర్ ఇంగ్లీష్ మీడియం కాన్వెంట్ విభాగం

- 506 స॥ చరిత్రగల ఆక్స్ ఫర్డ్ యూనివర్శిటీ (ఇంగ్లండ్) వారి సమగ్ర పాఠ్య ప్రణాళిక ననుసరించే ఏకైక కాన్వెంట్ స్కూల్!
- ఆంగ్లో-ఇండియన్స్ & ఇతర రాష్ట్రాల టీచర్స్! 100% ఫలితాలు!

ఆక్స్ ఫర్డ్ క్రియేటివిటీ స్కూల్
Near Vijayawada
తంకిపాడు—521 151

BABU ADS



వెంకట
సుధాకర్

19-11-1958 — 25-6-1979

కనిపించుకున్న
వెన్నెల కురిపించేది
నువ్వు -
మంచు ముత్యాలు
నీకై వేచే గడ్డిపూవులం
మేము

మిత్రులు: మచిలీపట్నం

"అవేం అక్కర్లేదు" అని తనవెంట తెచ్చుకున్న సంచీని తీసి టీపాయ్‌మీద పెట్టాడు.

"చాలా నీట్‌గా ముస్తాబయి వున్నావు" అన్నాను... టక్‌చేసిన ప్యాంట్, షర్టూ చూస్తూ. బూటు లేసు విప్పదీస్తూ.... "యింటి నుంచి నీ వొద్దకే" అన్నాడు.

"యేవిటా సంచీలో" అన్నాను.

"అందులో నీ బియాట్రిస్ వుంది" అన్నాడు కళ్ళెగరేస్తూ....

"ఈజిట్" అని తీసి చూశాను. ఫుల్ బాటిల్ నారింజ రంగులో ద్రవం. "యేమిటది" అన్నాను.

"అచ్చవైన దేశవాళీ తయారీ.... ద్రాక్ష, ఖర్జూరాలు, జాజి, తుమ్మచెక్క వగైరాలతో అద్భుత తయారీ. నా మిత్రుడే చేశాడులే. మరేం ఫర్వాలేదు. టేస్ట్‌చేసి తీసుకొచ్చాను బాగుంటే నీకోసం" అన్నాడు.

"మరి యీ డ్రెస్ విప్పేసి లుంగీ కట్టుకుంటావా దేశవాళీ పుచ్చుకుంటూ యెందుకీ విదేశీ యిరుకు" అన్నాను.

"లేదు. అలా వుంటేనే బావుంటుంది. చూశావా గాలిబ్ గజల్‌ని సైగల్ డిస్కో ట్యూన్‌కి పాడితే యెలా వుంటుందా అని ఆలోచిస్తాను నేను. నీకు తెలుసుగా" అన్నాడు.

నారాయణ మాట్లాడుతుంటే వొక్కోసారి ఆ వ్యక్తికీ మాటలకీ సంబంధం లేనట్లు అనిపిస్తుంది. మనిషితో సంబంధం లేని మాటలు వినాలంటేనే అసహనంగా వుంటుంది. మన మంత్రులు, కళాకారుల యెన్నోవర్గాల యెందరో మహానుభావుల ఉపన్యాసాల్లో, ఉపదేశాల్లో - ఈ ఘోరమైన అశాంతే యెదురవుతుంది, విన్నప్పుడల్లా.

టీపాయ్‌మీద గ్లాసులిచ్చి, నీళ్ళ గాజు కూజాని అమర్చి లోపలి లైటుంచి బయటి లైటు తీసివేశాను. మసకగా వుంది వెల్తురు. నారాయణ మొహంలోని భావాల్ని అంతగా తెలియనివ్వటం లేదు. నాకు తాగుడంతగా అలవాటు లేదు. యెప్పుడో చాలా అరుదయిన సందర్భాల్లో తప్ప, వీలయినంతగా తప్పించుకుంటూ వుంటాను. నా గ్లాసు నీళ్ళతో నింపి "చివరి రౌండుకి కలుస్తాలే నువ్వు కానీ" అన్నాను. గ్లాసుకి గ్లాసు తాకించి ఆ శబ్దాన్ని ఆనందించినట్లు కాసేపు మౌనంగా వుండి "యివ్వాళే మా వూర్నించి వొచ్చేను" అన్నాడు. అది దేనికి వుపోద్ఘాతమో వెంటనే స్ఫురించకపోయినా వాళ్ళ పాలేరు మాత్రం వెంటనే గుర్తొచ్చాడు నాకు. క్రితం వారమే యేదో సాహిత్య సభకి నారాయణ పక్కవూరు వెళ్ళాల్సొచ్చి అలాగే నారాయణ బలవంతం మీద వాళ్ళవూరికి వెళ్ళక తప్పింది కాదు నాకు. అక్కడ గడిపిన నాలుగైదు గంటల్లోనూ వాళ్ళ పాలేరు వీరప్ప గొడవ నా కళ్ళలో పడింది. అతని భూమి పట్టా గొడవ యేమయివుంటుందో అనే కుతూహలంతో - "యేవిటీ.. ఆ పాలేరుకి ఆ రెండెకరాలైనా దక్కనిచ్చావా" అన్నాను.

"పాలేరు రైతు కాకూడదు. పాలేరుకి సొంతభూమి వుంచడంవల్ల మనం నష్టపోయేదటుంచి మనలాంటి పెద్దమనుషుల ఇళ్ళలో కూడా ఇట్లాంటి నష్టాలకి నాంది పలికిన వాళ్ళమవుతాం. సూచనగా వాళ్ళు ఇది అందుకుంటే చాలా కష్టంకదా. అంటుకుంటే ఆరేదికాదు ఈ నిప్పు మరి! కాబట్టి మేనేజ్ చేసేశాం" అన్నాడు.

"మరి అతను రిపోర్టూ అవీ చేస్తానన్నాడే" అన్నాను సందేహంగా.

"చిన్న నదులన్నీ పెద్ద నదిలో కలవాలి. పెద్ద నదులన్నీ సముద్రంలో కలవాలి. అదే జరుగుతున్నది కూడా. కాబట్టి ఈ సూత్రాన్ని నమ్ముతాను నేను. మా గ్రామంలో వాతలు పెట్టుకున్న నాలుగు నక్కలూ నన్నే చూసి భయపడుతాయి. నేను వేసే ముక్కల్ని తింటున్న విశ్వాసం వుందికదా!"

పాలేరు వీరప్ప గుర్తొచ్చాడు. అతని నీళ్ళు నింపుకున్న కళ్ళు గుర్తొచ్చాయి. నన్నూ కాస్త చెప్పి చూడమని ఎంతో బతిమిలాడాడు కూడా అప్పుడు.

"నువ్వొక ఫ్యూడల్ స్కౌండ్రల్‌వి" అన్నాను పళ్ళబిగువున.

"నేనూ అనగలను చాలా. నువ్వొక జీతం లేని గ్రుడ్డుపెట్టే కోడిపెట్టవి. యెన్నైనా అనగలవు. కానీ అన్నీ నువ్వే ఆలోచించు" అన్నాడు నింపాదిగా.

నేను యేం మాట్లాళ్ళేదు. అన్నీ అవి నారాయణ మరీ పిలిచిన కొద్దీ నాలో కంపరం యెక్కువౌతుంటుంది. కాని అతని ధోరణే అంత. సన్నిహితత్వం కలగజేసుకోటంలో యెంత గడుసుపిండమో సమయమెరిగి మాటల్లో దెబ్బలు తీయటంలోనూ అంతే నేర్పరి. మా మధ్య యేమీ మాటలు దొరకనట్లు మౌనం. జైలు గదిలో పరస్పరం అసహ్యించుకునే ఖైదీల మనసుల్లో యేర్పడే కఠోర నిస్పృహాయ నిశ్శబ్ద నిశ్శబ్దం.. దాన్ని బద్దలు చేస్తున్నట్టు తల అటూ యిటూ తిప్పి చూసి -


"యెప్పుడు కొన్నారేంటి కింది వాటా వాళ్ళు టీ వీ." అన్నాడు డాబాలో వో మూల అమర్చి వున్న యేంటినాను చూస్తూ.

"వారం రోజులైనా కాలేదేమో" అన్నాను అనాసక్తంగా.

"టీ వీ. చీటీ పెట్టాను చేరరాదా! మీ యూనివర్శిటీ ప్రొఫెసర్లు కూడా యిద్దరు కట్టారు." అని వున్నట్లుండి నవ్వి "యెంత లాభవో! తెలుసా నాకు యీ సంవత్సరం చీటిమూలంగా అయిదువేలు" అన్నాడు కళ్ళెగరేస్తూ అయిదు వేళ్ళని చూపిస్తూ.

"అయితే నిచ్చెన వేశావన్నమాట. కేపిటల్ నీదేనా" అన్నాను సీరియెస్‌గా.

"చూడన్నా.... నీ ధోరణి చూస్తుంటే యిదేదో మోసం అనేలా వుంది నీవు. అయినా దీనికి కేపిటల్ అవసరమేమొచ్చింది కావలసింది నమ్మకం - నమ్మించగలగటం. యిళ్ళు అద్దెలకిచ్చినా, డబ్బులు వడ్డీలకిచ్చినా, లంచాలిచ్చిపుచ్చుకున్నా, పర్మిట్లు తీసుకున్నా, లైసెన్సులు యిప్పించినా, పుస్తకాలు రాసుకున్నా - అమ్ముకున్నా, అన్నీ యెందుకంటావ్! నీకు తెలీదని కాదు. నువ్వివన్నీ చెయ్యలేవని. కాదు.... చెయ్యవని తెలుసు. మరి బతకటం కోసం జీవితంలో పైకి రావటం కోసం, పేరు



నిలబెట్టుకోడం కోసం యివి చెయ్యక పోతే యెలా గడుస్తుందో నువ్వే చెప్పు యీ బాడుకోవ్ సమాజంలో. యెట్లా చెప్పు? మనిషి లక్ష్యం యేమిటంటావ్? బతకటం.... వీలైనంత సుఖంగా దర్జాగా— అంతే కదన్నా-కొంత తేడాలతో కావొచ్చు-యేం.." అన్నాడు బటానీ నవులుతూ.

"కాని మనిషి జంతువు కాదు. మరీ అలా సంస్కార హీనంగా, అడ్డదిడ్డంగా యితరులీన్నీ, తననీ మోసపుచ్చుతూ మోసపుచ్చుకుంటూ—" యింకా యేదో చెప్పబోయాను.

"మరి యింకెలా బతకాలి. యెలా బతకడానికి వీలవుతుంది." అని దూకుడుగా చూస్తున్నాడు నావేపే.

ఆలోచనలో పడ్డాను. గ్లాసు తీసుకుని నెమ్మదిగా మంచినీళ్ళు తాగి- 'అవును.... యింకెలా బతుకుతున్నట్టు? యీ పై పొరల్లో వున్నదంతా యేమిటి? అందమైన సంస్కార పూవ్పుత. రంగు రంగుల పూత. దోపిడీ.... మోసం.... అంటే మతం పేరుతోనే కాదు. ప్రేమ పేరుతోనూ. మానవత్వం పేరుతోనూ యెంతో దోపిడీ జరుగుతోంది. యెంతో మోసం జరుగుతోంది. కొందరికి కష్టపడ్డమే తెలుసు. కొందరికి కష్టఫలితాన్ని పిడికిలిలో బిగించేసుకోటం తెలుసు ... ఆడించుకోటం తెలుసు. ఆ నిర్దాక్షిణ్య జీవిక రగడలో అవకాశం, అవసరం, అబద్ధపు విలువల ప్రచారం. ఆరాధనా వోహ... "మానవుడా-ఖైదీ, రౌడీ, ఖూనీకోర్, బేబీ, మానవుడా మానవుడా....'

నా ఆలోచనల్ని చెదరగొడ్తూ ప్రారంభించాడు నారాయణ ముందుకు వంగి.... "నిన్న రాడికల్ల దొర మీటింగులో కూడా అదే చెప్పాడు ... యేదో దోపిడీ, పీడన, తుపాకి, లాల్ సలామ్ అనే పదాలే బాగా వినిపించాయి. కాని నాకొకటి మాత్రం నచ్చింది. తుపాకి గొట్టం నుంచే రాజ్యం రావాలి అన్నది. విప్లవం రావాలన్నాడు. వొచ్చి తీరుతుందన్నాడు. యువకులంతా నెత్తురుధార పోయాలని హుంకరించి మరీ నిలిపాడు వుపన్యాసం" అని ఆ దృశ్యాన్ని గుర్తుకు తెచ్చుకున్నట్లు అరమోడ్పు కళ్ళతో గట్టిగా పొరలు పొరలుగా విశ్శబ్దాన్ని చీలుస్తూ అతని నవ్వు.

"నువ్వెందుకు పోయావక్కడికి" అని ఆశ్చర్యంగానూ కొంత అసహనంగానూ అడిగాను - చీకటిగా వుండడంతో నా మొహంలో అసహ్యం కన్పించలేదు.

"యెందుకేవిటి? నా గ్రామంలో యువజనులకి సలహాదార్ని. నా దగ్గర విప్లవ సాహిత్యం వుంది. కమ్యూనిస్టు కులపోళ్ళతో సంబంధం కూడా వుంది. వాళ్ళ మీటింగులకి చందాలు పోగుచెయ్యటం నుంచీ మీటింగుల్లో అప్పుడప్పుడూ కవిగా, వక్తగా పాల్గొనటం వరకూ నా హస్తం వుండాల్సిందే. ఈః మధ్య మీటింగులో నా పాట బాగా మెచ్చుకున్నారు-వింటావా అది" సమాధానం కోసం కూడా ఆగకుండా పాడ్డం ప్రారంభించాడు.

"బందూకు పట్టరా తమ్ముడూ
ఎర్ర బందూకు పట్టరా
అడవుల్ల కొండల్ల
అదిలించి కదిలించి"

—పాట సాగిపోతూవుంది. నారాయణ కంఠం కమ్మనైంది. కంఠమే కాదు కలం పోటు కూడా తక్కువైందేమీ కాదు. కథ అయినా, కవిత అయినా, నాటిక అయినా, బుర్రకథ అయినా సాహిత్య ప్రక్రియల్లో యేదైనా చూడందే వొదలడు. వున్నట్లుండి యీ లోకంలో కొచ్చాను. పాట స్థాయి హెచ్చుగా వుంది కాని-యీ స్వరం .... స్వరం భరించలేకపోతున్నాను. స్వరంలో యేదో లోపం వుంది. ఆ లోపం గుర్తుపట్టగలున్నా నేను. మాట్లాడినా రాసినా, పాడినా, గీసినా ఆ లోపం యే రూపంలోనైనా యెక్కడున్నా గుర్తుపట్టగలున్నా నేను. కాని యీ మధ్య యెక్కడ చూసినా ఆ లోపమే విశ్వరూపంతో యెందులో చూసినా కనిపిస్తోంది. యిక భరించలేక....

"సన్ ఆఫ్ యెబిచ్! బ్లడీ ఆపర్చునిస్ట్" పళ్ళు కొరుకుతున్నాను నాకు తెలీకండానే.

నారాయణ హఠాత్తుగా పాట ఆపి యేమిటన్నట్టు నా మొహంలోకి చూసి నెమ్మదిగా గ్లాసు నింపుకుంటున్నాడు.

నిజమే వీడు యేదో విచిత్రమైన ప్రాణిని గుర్తుకు తెస్తున్నాడు. కాదు, కాదు, పరాన్నజీవి మాత్రమే కాదు. మరేదో నీటిలో, భూమిలో, గాలిలో వొకే శరీరంలో అన్ని లక్షణాల్ని సంతరించుకుని బతికేస్తున్న ఆ విచిత్ర ప్రాణిని గుర్తుకు తెస్తున్నాడు. బతకడం యేకైక లక్ష్యమయితే, యెందుకు, యెలా అన్న ప్రశ్నలు హాస్యాస్పదాలయితే.... యిలాంటి జీవులున్నంతకాలం యేమీ ధోకా లేదు.... కళ్ళు మూసుకుని మళ్ళీ తెరిచాను.... నారాయణ స్థానంలో యేదో వింత ఆకారం గోచరించింది.... ప్రక్కన, చుట్టూ అంతా నా మొహమంతా కొద్దిగా చెమటలు పట్టినట్లనిపించి బలంగా రుద్దుకున్నాను అరిచేతుల్తో .... గొంతాప్పుకుపోతున్నట్లనిపించింది.

"యేమన్నా! చివరి రౌండ్ ప్రామిస్ చేశావు. నువ్వు మరిచిపోయినా నేను మరవను. మరి కానీ" అన్నాడు నారాయణ బాటిల్ యెత్తిమాస్తూ.... యింకా మూడు వుమ్నలు మిగిలి వున్నట్లుంది. బాటిల్ తీసుకొని పైకెత్తి "కామ్రేడ్.... కమ్యూనిస్టు ప్రభుత్వం వొస్తే.... నువ్వే సాహిత్య కమిసార్వై పోతావేమో" అందామనుకుని-ఆగి-బాటిల్ లో మిగిలిన ద్రవాన్ని నీట్ గా తాగేశాను. మంటగా....మత్తుగా గొంతులో యేదో కాలిపోతున్నట్లు చురుక్కుమనే బాధ....కళ్ళు మూసుకున్నాను గట్టిగా- వూహూ లాభం లేదు.

"బిరడా యెక్కడ" అంటున్నాడు నారాయణ టీపాయ్ అంతా గుడ్డివాడిలా వేళ్ళతో తడుముతూ....

"లేదు .... యెక్కడో .... దొరకదిప్పుడు" గొణిగి మళ్ళీ కళ్ళు మూసుకున్నాను. యెక్కడ నారాయణని చూడాల్సి వొస్తుందోనని... కాని కళ్ళు మూసుకున్న తరువాత కూడా ... కనిపిస్తున్నాడు..... అటు ఇటూ అంతటా .... అరవాలనుకున్నాను.... మాటలు గడ్డకట్టుకు పోయినట్టు- గొంతు పెకలలేదు.

